### తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో

# తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటన

**యుద్ధ ప్రాతపధికన సహాయక చర్యలు చేపట్టాలి - అధికారులకు తుడా ఛైర్మెన్ ఆదేశం**

**మంగళం మేజర్ న్యూస్**

మిగ్ జాం తుఫాన్ ప్రభావం తిరుపతి అర్బన్ మండలం తిరుమలనగర్ పంచాయతీ పరిధిలోని కెవిఆర్ నగర్ లో 118 నివాస గృహాలు వర్షపు నీటితో నిండిపోయాయి. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆదేశాలతో అత్యవసరంగా పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి బాధితులకు వసతి కల్పించారు. మంగళవారం కెవిఆర్ నగర్ లో నివాస గృహాలను పరిశీలించిన మోహిత్ రెడ్డి వరద ఉధృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నెలకొన్న నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో సమస్య పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆ తరువాత పునరావాస కేంద్రంలో సేద తీరుతున్న ప్రజలను పరామర్శించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భోజన సదుపాయాలు, అవసరమైన దుప్పట్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ.. నిరంతరం సహాయక చర్యల్లో అధికారులకు సహకారం అందించాలని వైఎస్ఆర్సీపీ శ్రేణులకు మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఏ అత్యవసర పరిస్థితులు నెలకొన్న వెంటనే సహాయక చర్యల్లో నిమగ్నం కావాలని

మిగతా 2లో

సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
బుధవారం | 06 డిసెంబర్ 2023 | పేజీలు 8



## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో

# తగిన చర్యలు చేపట్టాం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

నగరంలో మూడు రోజులుగా కురిసిన వర్షానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని టిటిడి ఛైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలియజేశారు. వరద ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాలలో మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ హరిత,

**లోతట్టు ప్రాంతాలలో వరద నీటిని చాలావరకు అరికట్టాం : టిటిడి ఛైర్మన్ ఎమ్మెల్యే భూమన**

2 లో

## జలదిగ్బంధంలో వరదయ్యపాలెం

**- స్తంభించిన జన జీవనం, రాక పోకలకు అంతరాయం**





**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**

తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో వాగులు వంకలు ప్రమాదస్థాయిలో ప్రవహించాయి. మండలంలో గోవర్ధనపురం,కడూరు, చిలమత్తూరు,పాండూరు, అంబికాపురం, సిఎల్ఎన్ పల్లి తదితర గ్రామాల్లో వరదఉధృతి కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.బిజిఆర్ కాలనీ,అనిల్ సెంటర్ జలమయం అయింది.వీరిని పునరావాస కేంద్రానికి తరలించారు. కొందరు లోకా ఫౌండేషన్ భవనం నందు, మరికొందరు జడ్పీ హైస్కూల్ గోవర్ధనపురం నందు వసతి పొందారు.ప్రభుత్వ వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు.భోజన సౌకర్యంపై రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ బొప్పన తిలక్ బాబు ప్రత్యేక దృష్టి సారించారు.అవంతి కాలనీలో ఇళ్ల లోనికి నీరు చేరింది.అవంతి రోడ్డులో మొల లోతు నీరు ప్రవహించింది.మండలంలో పలు చోట్ల రోడ్లపై చెట్లు విరిగి పడడంతో సహాయక చర్యలు చేపట్టారు.ఓ ప్రముఖ పరిశ్రమకు వెళ్లిన కార్మికులు ఇళ్ళు చేరక వరదయ్యపాలెం లో తలదాచుకునే పరిస్థితి ఏర్పడింది.విద్యుత్తైన్లు చెట్ల మధ్య ఇరుక్కోవడం, స్తంభాలు వాలి పోవడం చేత,విద్యుత్ సరఫరా లేక పోవడంతో ఫోన్‌లు

మిగతా 2 లో

## మమ్మల్ని ఆదుకోండి మహాప్రభో

**- ఉప్పంగి హరిజనవాడ కాలనీ ప్రజలను అధికారులకు విజ్ఞప్తి**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుపతి నగరంలోని పలు ప్రాంతాలు కాలనీలు నీటి మునిగాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉప్పొంగి హరిజనవాడ కాలనీ భారీ వర్షాలకి నీత మునిగి ఇళ్లలోకి మీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు ఎవరూ ఇటువైపు చూడకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక లబోదిబోమంటూ మమ్మల్ని ఆదుకోండి మహాప్రభు అంటూ అధికారులను వేడుకుంటున్నారు. ఇంత జరుగుతున్న ఇక్కడ ఏ అధికారి రాకపోవడంతో పారిశుద్ధ్యం లోపించి, త్రాగునీరు వసతి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీగా కురుస్తున్న వర్షాలతో దాదాపు 70 ఇళ్లలో వర్షపు నీరు చేరడంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడిపారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు, డ్రైనేజీ నీరు కలిసిపోయి త్రాగే నీళ్లు కూడా కలుషితమయ్యాయి. దీంతో అండర్ డ్రైనేజీ నీళ్లు పొంగి ఇళ్లల్లోకి చేరిపోయాయని, వాసనతో కంపుతో భరించలేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి తమలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఉప్పంగి హరిజనవాడ ప్రజలను ఆదుకోండి**

ఉప్పొంగి హరిజనవాడ ప్రజలను ఆదుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న ఉప్పొంగి హరిజనవాడ ప్రాంతంలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఎం బృందానికి తమ గోడును వెలబుచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉప్పంగి హరిజనవాడ, గొల్లవానిగుంట, ఆటోనగర్, కరకంబాడి

మిగతా 2 లో

## టిటిడి పవిత్రతను మంట కలుపుతోంది వైసిపి ప్రభుత్వమే

**- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు**



**తిరుపతి, మేజర్‌న్యూస్:**

తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క పవిత్రతను మంట కలుపుతోంది వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మేనని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవి నాయుడు ఆరోపించారు. తిరుపతిలో మంగళవారం రవి నాయుడు మీడియాతో మాట్లాడారు. తిరుమలలోని వెంగమాంబ అన్నదాన సత్రంలో ఉడకని భోజనం పెట్టి భక్తుల మనోభావాలను దెబ్బతీయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. భక్తుల సౌకర్యాలు కల్పించడంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి, ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. తిరుమలలో భక్తులకు వసతులు కల్పించడంలో టిటిడిఈఓ ధర్మారెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అందుకు బాధ్యత వహించాలని చెప్పారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్వామివారి భక్తుల కోసం భక్తులు భోజనం చేయడానికి ఏర్పాటు చేసిన నిత్యాన్నదానాన్ని ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని వ్యక్తం చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని వికృతి చేష్టలు జగన్ రెడ్డి చేస్తున్నారనివిమర్శించారు. జగన్ రెడ్డికి వెంకటేశ్వర స్వామి అంటే నమ్మకం లేదని, తిరుమల పవిత్రతను దెబ్బతీయాలనే మొదటి నుంచి కంకణం కట్టుకున్నాడని ఆరోపించారు. బంధువులనే టీటీడీ ఛైర్మన్లుగా చేసుకొని తిరుమల తిరుపతి దేవస్థానం సంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఏ ముఖ్యమంత్రి చేయని వెదవ పనులు ఈ జగన్మోహన్ రెడ్డి చేపిస్తున్నాడు. శ్రీవారి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తే దాన్ని రాజకీయం చేసేలా టీటీడీ ఛైర్మన్

మిగతా 2 లో

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటన

కోరారు.

**మంగళం క్వార్టర్స్ లో..**

అంతకుముందు మంగళం క్వార్టర్స్ లో వర్షం ప్రభావానికి రామాలయం ప్రహరీ గోడ కుప్పకూలిపోయింది. ఈ గోడ పక్కనే పార్కింగ్ చేసిన ఆటో ఉండటంతో పూర్తిగా దెబ్బతింది. ఈ సంఘటనను పరిశీలించిన మోహిత్ రెడ్డి ఆటో యజమాని రాముని పరామర్శించారు. మెరుగైన జీవనం కోసం ఒక నెల క్రితమే కొనుగోలు చేసిన ఆటో దెబ్బతినడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పరిహారం అందించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

లిఅంటువ్యాధులు ప్రబలకుండా చర్యలులి

ప్రజలు అనారోగ్యాలు, అంటువ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెల్త్ అధికారులకు తుడా ఛైర్మెన్ సూచించారు. ఎటువంటి కలుషితం లేని తాగునీరు ను అందించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా యుద్ద ప్రాతపదికన చొరవ తీసుకోవాలని ఆదేశించారు.

## జలదిగ్బంధంలో వరదయ్యపాలెం

పని చేయక,సరైన సమాచారంలేక పలువురు కార్మికుల కుటుంబసభ్యులు ఆందోళన చెందారు.కాంబాకం చెరువు నిండడం వలన నీరు వరదగా మారి,సుమారు 100 ఎకరాలలో నాటిన వరి దెబ్బతిన్నదని స్థానిక కాంబాకం రైతులు నరేంద్ర,రాజ,సుబ్రాహ్మణ్యం రెడ్డి,జయప్రకాశ్ రెడ్డి,తదితరులు తెలిపారు.కాంబాకం,రామిరెడ్డి పాలెం ఎస్టీ కాలనీ నందు కొన్ని ఇళ్ళు పడిపోయి,కొందరు నిరాశ్రయులు అయ్యారు.వీరిని ప్రభుత్వం ఆదుకోవాలి అని వారు కోరారు.స్థానిక ఎస్ఐ నాగార్జున రెడ్డి,తహశీల్దార్ గౌరీ శంకర్ రావు,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం వరద పరిస్థితిని గమనిస్తూ,సిబ్బందిచే పటిష్టమైన చర్యలు చేపట్టారు.కలెక్టర్ ముందుగా హెచ్చరికలు జారీ చేసినప్పటికి కొన్ని పరిశ్రమలు శెలవు ప్రకటించక పోవడం పట్ల పలువురు

## మొదటి పేజీ తరువాయి

కార్మికులు నిరాశ చెందారు.మంగళవారం మధ్యాహ్నం నుంచి కాస్త తెరప రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రంకు హెవీ వాహనాలు వాగు దాటడంతో రాక పోకలకు కొంత ఊరట కలిగింది.నిత్యావసర వస్తువులు ఐన పాలు,త్రాగునీరు అందక పలు చోట్ల ప్రజలు ఇబ్బందికి గురయ్యారు.విద్యుత్ శాఖలో సరిపడా సిబ్బంది లేక మరమ్మత్తులు చర్యలు ఆలస్యం అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది.విద్యుత్ శాఖ ఏ ఈ శివప్రసాద్ కు పెను ప్రమాదం తప్పింది.

## టిటిడి పవిత్రతను మంట కలుపుతోంది వైసిపి ప్రభుత్వమే

మాట్లాడడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఇకపై భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వైకుంఠం వైకుంఠం టు లో వేచి ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు పాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భక్తులకు పంపిణీ చేస్తున్న అన్నదాన ప్రసాదాల విషయములో టీటీడీ రాజీపడటం సమంజసం కాదన్నారు. వెంటనే టీటీడీ ఈవో చైర్మన్లు భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టిటిడి బోర్డు దీనిపై వెంటనే సమీక్ష ఏర్పాటు చేసి సత్వరమే చర్యలు తీసుకోవాలని రవి నాయుడు డిమాండ్ చేశారు.

## మమ్మల్ని ఆదుకోండి మహాప్రభో

రోడ్డు, వెంకట్ రెడ్డి కాలనీ ప్రాంతాలలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని గుర్తించిన ప్రజల సమస్యలను మున్సిపల్ కమిషనర్, తాహాసిల్దార్ పరిష్కరించాలని కోరారు. పారిశుద్ధ్యం ఇబ్బందితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు25 కేజీల బియ్యం, పప్పు వంటి నిత్యవసర సరుకులు, పదివేలు చొప్పున ఆర్థిక సహాయం అందించాలని అధికారులను కోరారు. ఆటోనగర్, గొల్లవాని గుంట ప్రాంతాలలో వర్షానికి ఇబ్బంది పడిన కుటుంబాలను ఆదుకోవాలన్నారు. మాల్వాడి గుండం, కపిల్ తీర్థం నుండి వస్తున్న నీరు శివ జ్యోతినగర్, ఎర్ర మిట్ట, సత్యనారాయణపురం, అమెరికన్ బార్ ఏరియాలలో ఏరులై పారుతుందని, ప్రజలు, వాహనదారులు అవస్థలు పడ్డారని, వర్షపు నీటి నిల్వ కోసం స్టోరేజ్ ట్యాంకులు నిర్మిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తగిన చర్యలు చేపట్టాం

అర్బన్ తాహాసిల్దార్ వెంకటరమణ, కార్పొరేషన్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. రెండో డివిజన్లోని పూలవాణిగుంట, లీలామహల్ ప్రాంతాలలో పర్యటించి వరద ఉధృతితను పరిశీలించి బాధితులతో మాట్లాడి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ ముందుస్తుగా వరద కాలువల్లో పూడిక తీయడం, కాలువలను ఆధునికరించడం, కొత్త కాలువలు నిర్మించడం వంటి చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీని వల్ల మరీ లోతట్టు ప్రాంతాల్లో మినహా వరద నీటి ఉధృతి చాలా వరకు అరికట్టడం జరిగిందన్నారు. వర్షం వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కార్పొరేషన్ అధికారులు ఆదేశించామన్నారు. అలాగే తుఫాన్ ప్రభావిత ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి ఆహార పానియాలను అందజేస్తున్నట్లు వివరించారు. పూలవానిగుంట, గొల్లవానిగుంట ప్రాంతాల్లోని వారిని పరామర్శిస్తూ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, ఏ అవసరమొచ్చిన తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పునరావాస కేంద్రాలకు తరలించిన వారితో పాటు, పునరావాస కేంద్రాలకు రాలేని పరిస్థితి ఉన్నా సరే అలాంటి వారికి ఆహార పానియాలను అందజేయాలని, వరద నీరు ఎక్కడా నిల్వ వుండకుండా చూడాలని కమిషనర్ హరిత, తహశీల్దార్ వెంకటరమణకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమాఅజయ్, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచెయ్య, ఆర్.ఐ. రామచంధ్ర, నాయకులు అజయ్ కుమార్, దూది శివ, తలారి రాజేంద్ర పాల్గొన్నారు.

## ఆరోగ్యకర సమాజం కోసం 'ఆడుదాం ఆంధ్ర'

**- ఆడుదాం ఆంధ్ర పలమనేరు జట్టు పై కుప్పం విజయం - ఎమ్మెల్సీ భరత్**






**కుప్పం,మేజర్ న్యూస్:** యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు, ఆరో గ్యకర సమాజం కోసం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుప్పంలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో పలమనేరు జట్టు పై కుప్పం జట్టు విజయం సాధించింది.పలమనేరు జట్టుకు ఎమ్మెల్యే వెంకటే గౌడ ప్రాతినిధ్యం వహించగా..కుప్పం జట్టుకు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ప్రాతినిధ్యం వహించారు. గ్రామీణ క్రీడాకారులును ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా గ్రామ స్థాయి నుంచి ఆరోగ్యకర జీవన శైలిని ప్రోత్సహించడం, వారిలో ప్రతిభను గుర్తించి జిల్లా జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీ పడేలా వారిని తీర్చిదిద్దడం ఈ పోటీల లక్ష్యమంటూ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కుప్పం నియోజకవర్గ యువత పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు జనసేన ఇంఛార్జి వినుత కోటా అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో పలు ప్రాంతాల్లో తుఫాను కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు నియోజకవర్గం జనసేన ఇన్చార్జి వినుత కోటా దాదాపు 2,000 మందికి అన్నదానం చెయ్యడం జరిగింది. ఉదయం పలు ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంగా ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందలేదని, 5 రోజులుగా పనులు లేక తినడానికి ఇబ్బందులు పడుతున్నట్టు ప్రజలు వినుతకి తెలిపారు, పలు గ్రామాల నుండి ఫోన్ ద్వారా ఇబ్బందులు వివరించారు. స్వయంగా పట్టణంలోని నియోజకవర్గ కేంద్ర పార్టీ కార్యాలయంలో నాయకులు, వీర మహిళలు భోజనాలు తయారు చేసి పలు ప్రాంతాల్లో అన్నదానం చెయ్యడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం ప్రాజెక్ట్ స్ట్రీట్, శ్రీకాళహస్తి మండలం వేడం యస్.టి కాలనీ ,తొట్టంబేడు మండలం ఈదలగుంట, చెంచు లక్ష్మి కాలనీలో అన్నదానం చెయ్యడం జరిగింది. నాయకులు కావలి శివకుమార్, తోట గణేష్, పేట చంద్ర శేఖర్, కవిత, శారద, గాయత్రి, రవి కుమార్ రెడ్డి, చిరంజీవి, గురవయ్య, ఉదయ్, జ్యోతి రామ్, దినేష్, బబ్లూ, రాజేష్, సురేష్, హేమంత్, గోపి, వంశీ, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా నమోదు, తొలగింపు క్షుణ్ణంగా పరిశీలించాలి:ఈఆర్ఓ ప్రభాకర్ రెడ్డి



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ఓటర్ల జాబితా నమోదు, తొలగింపు ధరఖాస్తు లను క్షుణ్ణంగా పరిశీలించాలని పుంగనూరు ఈఆర్ఓ, జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, బీఎల్ఓ లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలన్నారు. ఎలాంటి తప్పులు చేసిన బీఎల్ఓలదే బాధ్యత అన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి తప్పులు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు అమరనాథ్, ఎంపీడీఓ రాజేంద్ర, డీటీలు వెంకటరమణ రెడ్డి, లోకేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ ఖాదర్, బీఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ బాధితులకు బొజ్జల సుధీర్ రెడ్డి ఆప్పన్న హస్తం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మీచౌన్ తుపాన్ కారణంగా శ్రీకాళహస్తి పట్టణం 4 వవార్డులో నిరాశ్రాయులైన పేదలకు 150 కుటుంబాలకు శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి వారికి నిత్యావసరాలు ఏర్పాటు చేసి క్లస్టర్ ఇంచార్జి మిన్నల్ రవి ద్వారా ఇప్పించి వారిని ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దసరాదాచారి, రాంబాబు,చెంగయ్య,సుబ్రహ్మణ్యం, రామూర్తి, ఖద్దర్, సాయి, సోము, గణేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న గాజులేరు

**- తలకోన అడవిలో భారీ వర్షం - మొరవ పోతున్న ఏటి చెరువు**

**- కాకులారం పల్లి రోడ్డులో దెబ్బతిన్న తారు రోడ్డు**

**- మేకల వారి పల్లి వద్ద కల్వర్టరు లీకేజీ**



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలో మిచాంగ్ తుఫాన్ తో రోడ్లు దెబ్బ తిన్నాయి. తలకోన అడవులలో కురిసిన భారీ వర్షానికి గాజులేరు, కప్పలేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రొంపిచెర్ల మండలంలోని ఏటి చెరువు నిండి మొరవ పోతున్నది. అలాగే ఏటి చెరువు మొరవ నీరు, తలకోన అడవుల నుంచి వస్తున్న నీరు చల్లంపల్లె ప్రాజెక్టుకు చేరుతున్నాయి. చల్లంపల్లె ప్రాజెక్టు కూడా 24 గంటల్లో నిండి మొరవ పోయే అవకాశం ఉందని రైతులు తెలిపారు. తలకోన నుంచి వస్తున్న నీటి ఉధృతి తో కాకులారం పల్లె సమీపంలో ఉన్న కల్వర్టరు కూడా దెబ్బతింది. మీచాంగ్ తుఫాను ప్రభావం వలన మండలంలో వ్యవసాయ పంటలు టమోటా, వేరుశనగ, వరి, ఉలువ పంటలు కూడా దెబ్బ తిన్నాయి. పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీ సమీపంలోని మేకలవారి పల్లె వద్ద కల్వర్టరు కుంగి పడింది. దీంతో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, ఎంపీడీవో రాజేంద్ర సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అయితే వర్షం తగ్గుముఖం పట్టడంతో వెంటనే మరమ్మత్తులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ శేఖర్, వైఎస్సార్సీపీ నాయకులు మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఓటరుగా నమోదుకు... మరో నాలుగు రోజులే అవకాశం

**- దరఖాస్తు చేసుకోండి : ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ**



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** 18, 19 సంవత్సరాల వయసు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం మరో నాలుగు రోజులు మాత్రమే ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ కోరారు. కొత్త ఓటర్ల నమోదు, తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని అవగాహన కల్పించడంలో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆటోల్లో ఏర్పాటు చేసిన మైక్ ల ద్వారా నగరంలో ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024 లో భాగంగా జనవరి 1, 2024 18 సంవత్సరాల పూర్తయ్యే వారికి ఓటు హక్కు నమోదు కోసం ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించినట్లు వివరించారు. కొత్తగా ఓటు హక్కు నమోదు కోసం ఫారం-6 పూర్తి చేసి ధ్రువపత్రాలతో బిఎల్ఓకు అందించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆన్ లైన్ పోర్టల్ లోనూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డిసెంబర్ 9వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని, ఈ విషయాన్ని గుర్తించి యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.

## తుఫాను బాధితులను వెంటనే ఆదుకోండి: చినబాబు డిమాండ్



**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** గత మూడు రోజులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా తూర్పు ప్రాంతాల్లో మిచాంగ్ తుఫాను ప్రభావం సర్వం కోల్పోయిన బాధితుల కుటుంబాలను ఆదుకోవాలని చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఓ ప్రకటనలో ముఖ్యమంత్రి, మంత్రులు క్షేత్రస్థాయిలో ఎక్కడో కూర్చుని ప్రకటనలు ఇవ్వకుండా గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా నాయకుడు చంద్రబాబు నాయుడు తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి అధికారులు అందరితో సమన్వయం చేసుకుంటూ బాధితులను ఆదుకునేందుకు కృషిచేశారని గుర్తుచేశారు. ఇప్పుడు మిచాంగ్ తుఫాను ప్రభావిత ముంపు గురైన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు అందజేయాలని కోరారు. ఇండ్లు పూర్తిగా కోల్పోయిన వారికి ప్రధాన మంత్రి అవాజ్ యోజన (పి. యమ్. ఈ. వై) స్కీమ్ క్రింద ఇండ్లు మంజూరు చేయాలని, పాక్షికంగా దెబ్బతిన్న వారికి 10వేలు రూపాయిలు, రైతులకు పంట నష్టానికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దెబ్బతిన్న రోడ్లుకు ,గండ్లు పడిన చెరువులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని చినబాబు కోరారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రిజిస్ట్రేషన్లలో

# మహిళలు ఉండేటట్లు చూడాలి

**- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో మహిళలు పాల్గొనేటట్లు చూడాలని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సచివాలయాల వద్ద డిస్ప్లే బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అసైన్మెంట్ భూముల వ్యవహారంలో సిసిఎల్ఏ నిబంధనలు పాటించాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్‌తో కలిసి ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు, ఎంఈఓ లు, డిఆర్డిఏ సిబ్బందితో చిత్తూరు కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు



సంబంధించి డిస్ప్లే బుక్ లేట్ లను ఇంకా చేర్చాల్సిన మండలాల్లో ఈ కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈవోపీఆర్డీలు క్షేత్రస్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్లు బాగానే జరుగుతున్నాయని ఐదు రకాల రిజిస్ట్రేషన్ ల లోనూ మహిళలు ఉండేటట్లు చూడాలని తప్పనిసరిగా ఆ విధంగా ఉండేటట్లు ఎంఈఓ లు, ఏపిఎంలు చూడాలని అన్నారు. అసైన్మెంట్ భూములకు సంబంధించి సి సి ఎల్ ఏ మార్గదర్శకాలను ఇవ్వడం జరిగిందని భూమి లేని వారందరికీ హక్కులు ఇచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ విషయంలో సీసీఎల్ఏ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి జంక్ ఓటర్లు, మల్టిపుల్ ఓట్లు ఇతర క్లెయిమ్ లకు సంబంధించి ఎటువంటి పెండింగ్ లేకుండా సకాలంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం చేసే విధంగా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలు ఎటువంటి తప్పులు లేకుండా చూసుకోవాలనన్నారు.

## రైతులకు తుఫాన్ నష్టపరిహారం చెల్లించాలి

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి డిమాండ్**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** గత వారం రోజులుగా కురుస్తున్న తుఫాన్ భారీ వర్షాల వల్ల రైతాంగం పూర్తిగా పంట నష్టం జరిగిందని రైతులకు తుఫాన్ పంట నష్ట పరిహారం తక్షణమే అందించి రైతాంగాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బుచ్చి నాయుడు కండ్రిగ మండలం లోని పలు గ్రామాలలో సీపీఐ బృందం పంటలు దెబ్బతిన్నా వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ధర్మయ్య మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం గ్రామీణ ప్రాంత ప్రజలను రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని వేలాది రూపాయలు అప్పులు చేసి వ్యవసాయం చేసిన రైతులు తుఫాన్ వల్ల కన్నీళ్లు పెట్టుకుంటున్నారని అన్నారు. వ్యవసాయ శాఖా అధికారులు , రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి గ్రామాలను సందర్శించి పంట నష్ట పోయిన రైతుల ను మరియు దళిత గిరిజన పేదలు ఇళ్లు దెబ్బతిన్నాయని వారికి కూడా వరద సహాయం కింద ప్రతి కుంటుంబానికి ఉచితంగా 30 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో సుమారు అన్నీ గ్రామీణ ప్రాంతాల రోడ్లు కూడా దెబ్బతిన్నాయని దెబ్బ తిన్న రోడ్లు ను బాగు చేయాలనీ ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. రైతులకు పంట నష్టరిహారాన్ని, వరద సహాయం అందించక పోతే స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య షణ్ముగం, రైతులు బాబు నాయుడు అనిల్ నాయుడు సురేష్ రాధాకృష్ణ వీర రాఘవులు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్ప యాత్రలో పాల్గొనండి

**- సీనియర్ బిజెపి నాయకులు చిట్టి బాబు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయం మేరకు 2047 సంవత్సరానికల్లా భారత్ ప్రపంచంలోనే ఒక అగ్రగామి దేశంగా విశ్వ గురువుగా రూపొందాలని, అందుకు భారతదేశం గురించి ప్రజలందరికీ తెలియాలని ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రతి గ్రామ పంచాయతీలో చేపట్టడం జరిగిందని సీనియర్ బిజెపి నాయకులు చిట్టిబాబు తెలిపారు. మంగళవారం స్థానిక గుడిపాల మండలం సి. బండ పల్లెలో వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారిచే నిర్వహించబడింది. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ చైతన్య రథం ద్వారా పేదల సంక్షేమం కొరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, పథకాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, జల జీవన్ మిషన్, రైతు సమ్మాన్ నిధి, పోషణ్ అభియాన్, ఏకలవ్య పాఠశాలలు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, ఉపాధి హామీ పథకం, గ్రామీణ వెల్నెస్ సెంటర్లు మొదలైన పథకాలపై ప్రజల్లో కల్పించడానికి నరేంద్ర మోడీ వీడియో ద్వారా మాట్లాడటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తరఫున , మోహన్ నాయుడు, సోమనాథ గౌడ్, ధన పాండు యాదవ్, సాయి ప్రతాప్, పండు యాదవ్, అన్నా దొరై, గణేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జాతీయ సదస్సు



సెమినార్లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ వీసీ భారతి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో "సుస్థిర భవిష్యత్తు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీలో మహిళలు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ సదస్సు మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రొఫెసర్ డి. భారతి వైస్ ఛాన్సలర్ ప్రసంగిస్తూ వివిధ రంగాలలో ఉన్న మహిళలను హైలైట్ చేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఎస్వీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్. రామమూర్తి పరిశోధనలో సుస్థిరత ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ప్రత్యేక ఆహ్వానితురాలు, ఎస్పీఎంవీవీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజనీ తన ప్రసంగంలో మహిళల జీవితంలో ఎదురయ్యే అవరోధాలు, వాటిని అధిగమించి వృత్తిపరమైన జీవితంలో ఎలా రాణించాలో వివరించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఐఎస్‌సిఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు సైన్స్ అండ్ టెక్నాలజీలో మహిళల ఆవశ్యకతను తెలియజేశారు. విశిష్ట అతిథి డా. చెంగ్రాయుడు గ్రీన్ టెక్నాలజీ గురించి, సుస్థిర భవిష్యత్ లో గ్రీన్ టెక్నాలజీ పాత్ర గురించి వివరించారు. కొంతమంది విద్యార్థులు తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మరిన్ని సమావేశాలు నిర్వహించాలని అభ్యర్థించారు. ఈ సెమినార్‌లో వివిధ కళాశాలల విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు 8 టెక్నికల్ సెషన్లలో 210 మంది పాల్గొన్నారు. 95 మంది విద్యార్థులు పత్రాలను సమర్పించారు. ప్రదర్శనల అనంతరం సమారాధన నిర్వహించారు. అలాగే ఎస్పీఎంవీవీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ. ఎ. శ్రీదేవి సెమినార్ నివేదికను సమర్పించారు. సెమినార్ కన్వీనర్ డాక్టర్ కె. పూర్ణచంద్రరావు ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. ఈ సెమినార్‌లో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ పి. జోస్నా, ప్రొఫెసర్ ఆర్. జయ మాధురి, ప్రొఫెసర్ బి. కిశోరి, డాక్టర్ జి. శిరీష, ఎస్పీఎంవీవీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై అవగాహన కల్పించండి

**: జెసి శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కలెక్టరేట్‌కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వ్యక్తులకు ఈవీఎంల పై అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్ లోని స్పందన హాల్‌లో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన



ఈవీఎంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం వద్ద ఉన్న ఇంచార్జ్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్ కు వచ్చేవారికి అదే విధంగా కలెక్టరేట్ సిబ్బందికి కూడా అవగాహన కల్పించాలని ఆ విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన కోసం ఏర్పాటుచేసిన గురించి ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్డీవోలను అడిగారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓఎన్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# పెండింగ్ ఓటర్ లిస్టును సిద్ధం చేయండి

## : ఓటర్ నమోదు అధికారి హరిత

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఓటర్ లిస్టు త్వరగా పూర్తిచేసి తుది ఓటర్ లిస్టు సిద్ధం చేయాలని బూత్ లెవెల్ అధికారులను ఓటర్ నమోదు అధికారి, నగర పలక సంస్థ కమిషన్ హరిత ఆదేశించారు. తుడా రోడ్డులోని కచ్చాపి ఆడిటోరియంలో మంగళవారం నియోజకవర్గం బూత్ లెవల్ ఆఫిసర్లు, సూపర్ వైజర్లు, అదనపు సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ బిల్వోల దగ్గర ఎలాంటి పెండింగులు వుండరాదని, బిల్వోల దగ్గర వున్న ఫారమ్ 6,7,8 క్లైమ్స్ మొత్తం మీ పరిధిలో విచారించి, పూర్తి వివరాలతో కార్యాలయానికి అందించాలన్నారు. కొత్తగా నమోదు అయిన ఓటర్ల వివరాలు అన్ని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వున్నాయా అని మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. మృతి చెందిన వారి ఓట్లను తొలగించడంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ, మృతుల కుటింబికుల నుండి డెత్ సర్టిఫికెట్ తీసుకోవడం చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చిన పిర్యాధులపై క్షుణ్ణంగా పరిశీలన చేసి రిపోర్టులను సిద్ధం చేయాలన్నారు. నిరాశ్రయుల రాత్రి బస కేంద్రంలో ఓటర్లుగా నమోదు చేసుకున్న వారు, ఇంకనూ అక్కడే వున్నారా లేరా అని పరిశీలించాలని, లిస్టులో పేరు వుండి అక్కడ లేకుండా వున్నవారిని గుర్తించి, లిస్ట్ ను తొలగించేందుకు ఫారమ్ 7 ను ధరఖాస్తు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పని చేస్తూ, నియోజకవర్గం ఓటర్ల లిస్టు పొరబాట్లు లేకుండా తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అదనపు అధికారులు అర్బన్ తాహాసిల్దార్ వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఆర్వోలు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, డిప్యూటీ తహసిల్దార్ జీవన్, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.




బూతు లెవెల్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఓటర్ నమోదు అధికారి హరిత

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఎస్‌పి జిల్లా ఇంచార్జి గా శివాడి గోవిందు



**పలమనేరు మేజర్ న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి , మరియు రాష్ట్ర కో ఆర్డినేటర్ పెనుమూరు గుర్రప్ప (రిటైర్డ్ జడ్జి) సూచనమేరకు చిత్తూరు జిల్లా కమిటీ లో కొంత మార్పు లు చేయడం జరిగింది. చిత్తూరు జిల్లా ఇన్చార్జి గా వున్నబ్రహ్మణపల్లి కుమారస్వామి ని జిల్లా కోశాధికారి గా జిల్లా కోశాధికారి గా వున్న శివాడి గోవిందుని జిల్లా ఇన్చార్జి గా మరియు కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి గా నియమించడం జరిగిందని మరియు సంగీతం సిద్దయ్య మూర్తి ని పలమనేరు నియోజకవర్గ ఇన్చార్జి గా నియమించడం జరిగిందని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్రబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా శివాడి గోవిందు మాట్లాడుతూ జిల్లా కార్యవర్గమంతా సహకరించి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

## కృష్ణాపురం జలాశయం నుంచి గేట్ల ద్వారా నీటి విడుదల



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం అమ్మపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కృష్ణాపురం జలాశయంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీటిమట్టం పెరగడంతో నేటిపారుదల శాఖ అధికారులు రెండు గేట్లు ద్వారా నీటిని సముద్రానికి విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ ఏఈ నాయక్ తెలిపారు. మొదట సైరన్ ద్వారా హెచ్చరికలు జారీ చేసిన అనంతరం నీటిని విడుదల చేశారు. సిఐ సత్తిబాబు, ఎస్సై దస్తగిరి, ఎస్ఆర్ పురం పోలీసులు తమిళనాడు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేడు కుల గణన సర్వే

**పలమనేరు, మేజర్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు పలమనేరు పట్టణం నందు కుల గణన సర్వే 2023 గాను రేపు 06 వ తేది సాయంత్రం నాలుగు గంటలకు పలమనేరు పురపాలక కార్యాలయం నందు మున్సిపల్ చైర్ పర్సన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున పలమనేరు పురపాలక సంఘా గౌరవ వార్డు కౌన్సిల్ సభ్యులతో పాటు పలమనేరు పట్టణంలోని వివిధ గౌరవ మతపెద్దలు మరియు కుల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున, సదరు సమావేశమునకు మత పెద్దలు మరియు కుల పెద్దలందరూ మరియు ఇతర ప్రజాప్రతినిధులు మరియు పలమనేరు ఎన్ జి ఓ మెంబెర్స్ అందరూ తప్పక హాజరై వారి అభిప్రాయము, సూచనలు ఇవ్వవలసిందిగా కోరారు.

## 10న స్టేట్ రాకింగ్ చెస్ టోర్నమెంట్ : దివాకర్ రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన పద్మశాలి భవన్ వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ రాకింగ్ చెస్ టోర్నమెంటు-2023 నిర్వహిస్తున్నట్లు డాలర్స్ గ్రూప్ చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన కార్యాలయంలో చెస్ టోర్నమెంట్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 6, 8, 10, 12, 14, 16 కేటగిరిలలో బాలురు, బాలికలకు ఈ పోటీలు జరుగనున్నాయని తెలిపారు. వివిధ జిల్లాల నుంచి ఈ చెస్ పోటీలలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. పాల్గొనదలచినవారు ఈనెల 8 తేదీలోపు తమ ఎంట్రీలను రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి చేస్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస సూరి, టోర్నమెంట్ డైరెక్టర్ బాలాజీ చౌదరి, సభ్యులు వెంకట, అనిల్ పాల్గొన్నారు.



చెస్ టోర్నమెంటు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దివాకర్ రెడ్డి చెస్ అసోసియేషన్ సభ్యులు

## ప్రతి ఒక్కరికి తమవంతుగా సేవలందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం




**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఇంటర్నేషనల్ వాలంటీర్ డే, ఇంటర్నేషనల్ లియో డేను కుప్పం లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వారు కుప్పం హెచ్ పి రోడ్డు నందు ఉన్న అంగనవాడి కేంద్రానికి కె సి హాస్పిటల్ యాజమాన్యం వారి సహకారంతో ఆట బొమ్మలు మరియు పిల్లలకు పరుపులు వితరణ చేయడం జరిగింది. సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఒక్కరికి తమ వంతుగా సేవను అందించాలనే ఉద్దేశంతో వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుండి పెద్దవారి దాకా ప్రతి ఒక్కరిలోనూ సేవ దృక్పథాన్ని నింపే ఉద్దేశంతో ఏర్పాటైన ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ వారి సమక్షంలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం తమకెంతో గర్వంగా ఉందంటూ లయన్స్ క్లబ్ రీజనల్ చైర్పర్సన్ డా. ఎ.మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సెల్వం , సభ్యులు మతిన్, చరణ్, లియో ఫ్యూచర్ కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, అంగన్వాడి ఉపాధ్యాయిని పద్మావతి పలువురు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలపై అవగాహనకే వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**కుప్పం, మేజర్‌న్యూస్:** కేంద్ర పథకాల పై అవగాహనకే వికసిత్ భారత్ సంకల్పయాత్ర ను ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ జి.శివశంకర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం మండల పరిధిలోని కృష్ణ దాసనపల్లె పంచాయతీ, మటార్లపల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన గురించి కేంద్ర పథకాలను ప్రజలలోకి తీసుకుపోవడానికి లబ్ధి పొందకుండా ఉండే వారికి లబ్ధి చేరాలని ఉద్దేశంతో కేంద్రం నుండి డిజిటల్ వ్యాన్ రావడంతో పర్యవేక్షించడం జరిగింది అన్నారు.ఇందులో ముఖ్యంగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్ అయితే ఏమి, స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు నిర్మాణం, పీఎం కిసాన్ సమన్ యోజన కింద రైతులకు 6000 రూపాయలు, 100 రోజుల ఉపాధి హామీ పథకం, ఉచిత కరోనా వ్యాక్సిన్, వీధి దీపాలు అయితే ఏమి, సిసి రోడ్లు, ఆయుష్మాన్ భారత్, సుకన్య సమృద్ధి యోజన ఆడపిల్లలకు, గ్రామీణ సడక్ యోజన కింద రోడ్డు నిర్మాణం, ఆవాస్ యోజన ఇల్లు నిర్మాణం, బాలింతలకు పౌష్టికాహారం, రైతులకు ఎరువుల మీద సబ్సిడీ, జన్ ధన్ జీరో అకౌంట్ ఓపెనింగ్, ముద్ర లోను, ఈ శ్రమ్ కార్డులు (లేబర్ కార్డు), ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. కేంద్రం నుంచి వచ్చే పథకాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి చెందాలనేదే నరేంద్ర మోడీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ జి శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్ తులసినాథ్, యువ నాయకులు భరత్ కుమార్ మరియు గారు గ్రామానికి చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడకండి.... మీకు అండగా నేను ఉంటా

- ముంపు ప్రాంతాలను పరిశీలించిన పులివర్తి నాని
- యోగిమల్లవరం ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది
- రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట చుట్టు పక్కల గ్రామాలను పరిశీలించిన పులివర్తి నాని
- మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంత వాసులకు "పులివర్తి నాని" భరోసా

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** గత మూడు రోజులుగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో తిరుపతి రూరల్, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తిరుచానూరు పంచాయితీ యోగిమల్లవరం, రామచంద్రాపురం మండలం రాయల చెరువు కట్ట మరియు చుట్టు పక్క కొత్త కండ్రిగ, కుప్పం గ్రామాలను నాయకులతో పరిశీలించిన చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి బాధితులను పలకరించారు. ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని టీడీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



## కొట్టుకుపోయిన చిన్న వంతెన

**- సత్యవేడు-ఊతుకోట మార్గంలో స్తంభించిన రాకపోకలు**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రెండేళ్లలో ముచ్చటగా మూడోసారి సత్యవేడు-ఊతుకోట మార్గంలోని వెంకట్ రాజుల కండ్రిగ సమీపంలో ఉన్న చిన్న వంతెన వర్షాలకు కొట్టుకుపోయింది. వెంకటరాజుల కండ్రిగ పెద్ద చెరువు నుంచి వర్షపు నీరు పరుగులు పెడుతుండటంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయింది. ఈ కారణంగా తిరుపతి-సత్యవేడు మార్గంలో రాకపోకలు నిలిచిపోయింది.

## మిచాంగ్ తుఫాన్‌కు ఆవు మృతి



**ఏర్పేడు, మేజర్ న్యూస్:**
మండలం యం డి పుత్తూరు గ్రామ పాడి రైతు సుధాకర్ రెడ్డికి సంబంధించిన ఆవు వారం రోజుల ముందు అరుదైన సాహివార్ జాతికి చెందిన పేయి దూడకు జన్మనిచ్చింది. మిచాంగ్ తుపాన్ కారణంగా నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇబ్బందులకు గురై మృదిచెందింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ మోహన ప్రియ వెంటనే మండల అధికారులకు పశువైద్యాధికారికి తెలియపరిచి పాడిరైతుకు తగిన న్యాయం చేయమని కోరారు. అధికారులు తగిన న్యాయం చేస్తామని తెలియచేసారు.

## జై కిసాన్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవం



**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట జై కిసాన్ ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో ప్రపంచ నేల దినోత్సవాన్ని వీకోటలోని తేజా కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి జై కిసాన్ కంపెనీ చిత్తూరు జిల్లా డిప్యూటీ మేనేజర్ సిద్ధారెడ్డి తిరుపతి జిల్లా ఎడిఎల్ అధికారి సౌజన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు నేల మరియు నీరు ఆహార ఉత్పత్తి,పర్యావరణ అవస్థలు మానవ శ్రేయస్సుకు పునాదిని వేస్తాయని కావున ప్రతి రైతు పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని పిలుపునిచ్చారు భవిష్యత్ తరాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అదేవిధంగా మట్టి పరీక్షలు చేసుకోవడం వల్ల రైతులకు కలుగు ఉపయోగాలపై అవగాహనకల్పించారు మరియూ మొక్కలు పెరగడానికి వాటికి అవసరమైన పోషకాలు అందించడానికి నేల మరియు నీరు అవసరమని తెలిపారు మెరుగైన నేల,నీటి నిర్వహణ కరువులు,వరదలు, తుపానుల వంటి విపరీతమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యాన్ని నేల కలిగి ఉంటుందని తెలిపారు కనుక పర్యావరణానికి హాని కలిగించే చర్యలను మానుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వీకోట మండల రైతులు జై కిసాన్ సిబ్బంది ఎస్పి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

### ఓటరు నమోదు, సవరణ దరఖాస్తులను

# క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన ఈఆర్వో, ఏఈఆర్వో

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**
ప్రత్యేక ఓటర్ల నమోదు అవగాహన, సవరణ కార్యక్రమంలో భాగంగా అందిన ప్రతి దరఖాస్తును బిఎల్వోలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. నగరపాలక సంస్థ పరిధిలో పీహెచ్ వాడ, మంగసముద్రం పోలింగ్ కేంద్రాల పరిధిలో జరుగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాన్ని మంగళవారం ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డా. జె అరుణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత పోలింగ్ కేంద్రం పరిధిలో కొత్తగా ఓటు హక్కు నమోదు కోసం అందిన ఫారం-6 దరఖాస్తులతో పాటు, ఫారం -7, 8 దరఖాస్తులను సంబంధిత డోర్ నెంబర్లకు వెళ్లి తనిఖీ చేశారు. దరఖాస్తు చేసింది



మీరేనా, డోర్ నెంబర్ సక్రమంగా ఉందా, ఈ సంతకాలు మీవేనా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ డా.జె అరుణ మాట్లాడుతూ... శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు, అవగాహన కార్యక్రమంలో భాగంగా అందిన దరఖాస్తులను బిఎల్వోలు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన చేయాలన్నారు. బిఎల్వోలు క్షేత్ర పరిశీలన కార్యక్రమాన్ని సూపర్వైజర్ అధికారులు కచ్చితంగా తనిఖీ చేయాలన్నారు. ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ కోసం అందిన ఫారం 6, 7, 8 దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అప్లోడ్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని జీరో డోర్ నెంబర్ ఓట్లు, ఒకే డోర్ నెంబర్లు 10కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నవాటిని కచ్చితంగా ప్రత్యక్ష పరిశీలన చేసి సరైన రికార్డులతో సమర్పించాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన పారదర్శకంగా జరగాలని, తప్పులు లేని తుది ఓటర్ల జాబితా తయారీకి అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సూపర్వైజర్ అధికారులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటినగరం మండలం కేశవ కుప్పం పంచాయతీ జీలవారి కండ్రిగ, ఎంఎం విలాసం పంచాయతీ పరిధిలో ఎన్ ఆర్ కండిగ, డిఎం పురం పంచాయతీలలో రైతులు వేసిన పంటలు తుఫాను వల్ల దెబ్బతిన్న గ్రామాలలో వరి, వేరుశనగా మరియు మొక్కజొన్న పంటలు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారి హేమలత వారి బృందం పరిశీలించారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ పద్మశాస్త్రి గిరిజన కాలనీలో పూరి గుడిసె నేలమట్టమయింది. దెబ్బతిన్న పంటలకు సంబంధించి ఉన్నత స్థాయి అధికారులకు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు ఎస్వీయూ ధర్మనిధి ఉపన్యాస

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్వీయూ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ తెలిపారు. బుధవారం ఉదయం 10:30 గంటలకు ఎస్వీయూ సెనేట్ హాల్లో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఆచార్య కట్టమంచి రామలింగారెడ్డి పేరుతో ఈ ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమంలో"ఆధునిక సాహిత్య విమర్శ - దృక్పథాలు"అనే అంశంపై హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు జి.అరుణకుమారి ప్రసంగిస్తారన్నారు. ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఇన్ చార్జి వీసీ ఆచార్య జీఎం సుందరవల్లి ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి సాహిత్యవేత్తలు, విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు హాజరుకావాలని ఎస్వీయూ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ పిలుపునిచ్చారు.

## మినీ స్టేడియం ఏర్పాటు చెయ్యకపోవడం సిగ్గుచేటు

**- టిడిపి ఇన్చార్జి డాక్టర్.వి.ఎం.థామస్**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**



వెదురుకుప్పం మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఉప ముఖ్యమంత్రి మరిచారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ మంగళవారం విమర్శించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా స్థలాన్ని ఆయన పరిశీలించారు. జాతీయస్థాయి మరియు రాష్ట్రస్థాయి క్రీడాకారులు ఉన్న వెదురుకుప్పంలో మినీ స్టేడియం ఏర్పాటుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న నారాయణస్వామి సమస్యల పరిష్కరించడం పట్ల దృష్టి సారించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉపముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించడానికి పరిమితమైనరే తప్ప నియోజకవర్గంలో రహదారులు, ఎన్నికల హామీలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం టిడిపి మాజీ మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి నియోజకవర్గ నాయకులు గుండయ్య, చంగల్ రాయులు యాదవ్, బీగాల రమేష్, తిరుమల నాథ్,దామోదరం, తదితరులు పాల్గొన్నారు.

# మృత్తికా థీమ్ జీవం వైవిధ్యానికి దోహదం

**- డా.జి.ప్రభాకర్ రెడ్డి**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
మృత్తికా థీమ్ జీవం వైవిధ్యానికి దోహదపడుతుందని శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్.జి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో మంగళవారం 2023 ప్రపంచ మృత్తికా దినోత్సవ వేడుకలు కళాశాల అసోసియేట్ డీన్ డా.జి.ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ మాట్లాడుతూ ప్రపంచ మృత్తికా దినోత్సవ థీమ్ అని, నేల, నీరు జీవవైవిద్యానికి, పంటలకు ఎంతో అవసరమైనవని తెలియజేశారు. నేల ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చని, తద్వారా ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన పంట ఉత్పత్తులను పొందగలమని పేర్కొన్నారు. కాబట్టి నేల ఆరోగ్యాన్ని, నీటిని సంరక్షించుకోవాలని తెలియజేశారు. మృత్తికా విభాగపు ఇంచార్జ్ హెడ్ డా. జి.పి.లీలావతి





ప్రపంచ మృత్తికా దినోత్సవ వేడుకలలో మాట్లాడుతున్న డీన్ డాక్టర్.జి.ప్రభాకర్ రెడ్డి, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

మాట్లాడుతూ 2023వ సంవత్సరపు ప్రపంచ మృత్తికా దినోత్సవ థీమ్ ముఖ్య ఉద్దేశం సుస్థిర నేల యాజమాన్యం వలన నేలసారం, ఆరోగ్యం వ్యవసాయానికి నీటి లభ్యత పెరుగుతుందని, వాతావరణంలో జరిగే మార్పులను తగ్గించవచ్చన్నారు. అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగపు హెడ్ డా.ఎం.వి.రమణ మాట్లాడుతూ నేల పరిరక్షణ వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. కీటక విభాగపు హెడ్ డా.కె.మంజుల సేంద్రీయ వ్యవసాయం వలన నేల సారవంతాన్ని రైతు నేస్తాలైన వానపాముల సంఖ్యను మెరుగుపరచవచ్చు అని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి కళాశాల అసోసియేట్ డీన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తుఫాన్‌లో నష్టపోయిన ఏపీ కి 5000 కోట్లు తక్షణమే విడుదల చేయాలి

**- పార్లమెంటులో గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ డిమాండ్**



**తిరుపతి, మేజర్‌న్యూస్ :**
రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన ఆంధ్రప్రదేశ్కు 5000 కోట్లు వెంటనే నష్టపరిహారంగా విడుదల చేయాలని పార్లమెంటులో ప్రశ్నోత్తరాల సమయంలో మంగళవారం గుంటూరు పార్లమెంటు సభ్యులు గల్లా జయదేవ్ నాయుడు కోరారు. రాష్ట్రంలో తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న పంటలను, రోడ్లను రైల్వే పరిశీలించేందుకు కేంద్ర బృందాన్ని పంపి ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దక్షిణ ఏపీకి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుఫాను కారణంగా గత నాలుగు రోజులుగా చాలా భారీ వర్షాలు కురుస్తున్నాయని,. దిగువ కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లోని బాపట్ల, మచిలీపట్నం మధ్య ఎక్కడో మిచాంగ్ తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ ప్రకటించిందన్నారు. భారీ వర్షాల కారణంగా కోస్తా, ఇతర జిల్లాల్లో వేలాది హెక్టార్లలో నిలిచిన పంట నాశనమైందని వివరించారు. ఈ తుపాను రైతులకు కన్నీళ్లు తెప్పించి, కోతకు సిద్ధంగా ఉన్న పంట కళ్ల ముందే పోతుండటంతో ఇతరుల బాధ ఆవేదన ఇంత అంత కాదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నష్టాన్ని గుర్తించి అంచనా వేసే పనిలో ఉందని, పంట, ప్రాణ, ఆస్తి నష్టం గురించి కొంత నిర్ధారణకు రావడానికి కొంత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. తుఫాను తగ్గిన వెంటనే కేంద్ర బృందాన్ని పంపించి వర్త నష్టం అంచనాను వేయాలని కోరారు. భారీ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయి, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది, ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలతో పాటు నిత్యావసరాలు తెచ్చుకోలేకపోతున్నారు. పై విషయాల దృష్ట్యా, నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పంటలు, రోడ్లు, భవనాలు, విద్యుత్ సరఫరా మరియు ఇతర మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి మరియు కేంద్ర సహాయం విడుదల కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పించడానికి వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే కేంద్ర బృందాన్ని పంపడం కోసం ప్రధాన మంత్రి హెూంమంత్రి లను కోరినట్లు జయదేవ్ తెలిపారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**- పథకాలను ప్రజలలోకి తీసుకునే విధానం**



**పాకాల, మేజర్‌న్యూస్:**
తిరుపతి జిల్లా పాకాల మండలం లోకేంద్రం నుండి లభించే డిజిటల్ వ్యాన్ రావడంతో మండలంలోని కే వడ్డేపల్లి మరియు లింగన్నపల్లి పంచాయతీలకు పర్యవేక్షించి పథకాలుగురించి ప్రజలకు తెలియపరచడం జరిగింది ముఖ్యంగా ఉజ్వలగ్యాస్ కనెక్షన్ మరుగుదొడ్ల నిర్మాణం సీఎం కిసాన్ సమన్ యోజనకింద రైతులకు 6000 రూపాయలు నూరు రోజులు ఉపాధి హామీపథకం ఉచిత కరోనా వ్యాక్సిన్లు వీధి దీపాలు సిసి రోడ్లు ఆయుష్మాన్భారత్ సుకన్య సమృద్ధి యోజన పథకం బాలింతలకు పౌష్టికఆహారం రైతులకు ఎరువులు సబ్సిడీలు ముద్ర లోన్లు మొదలైనవిపేదరికం మరియు నిరుపేదరికంలో ఉండే ప్రతి కుటుంబానికికేంద్ర సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా కృషి చేస్తున్నారు జిల్లాస్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలోథం పాల్గొని కేంద్రం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకితీసుకోవడం జరుగుతున్నది మండలంలోని పంచాయతీ ప్రజలువిశేష స్పందన పొందుతున్నారు ఈ కార్యక్రమంలో భారతీయజనతా పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి శ్రీధర్ బాబు మరియు చిత్తూరు జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ పాకాల మండల అధ్యక్షులు బ్రహ్మం మండలప్రభుత్వ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలోపాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా మృత్తికా దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సి రమణ, ముఖ్య అతిథులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఘనంగా మృత్తికా దినోత్సవం వేడుకలు సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి రమణ అధ్యక్షతన మంగళవారం ఘనంగానిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేలకోతకు గురి అవ్వడానికి గల కారణాలను సంరక్షణ పద్ధతులను వివరించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న మృత్తికా దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. 2023కి నేల, నీరు జీవనాధారము అనే అంశాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధానంగా నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈశా ఫౌండేషన్ స్వచ్ఛంద సేవకులైన డాక్టర్ కిషోర్ కుమార్ (మానసిక వైద్య నిపుణులు) డాక్టర్ నీలిమ (చర్మవ్యాధి నిపుణులు) నేల పరిరక్షణ కోసం వారు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. డాక్టర్ కె.వి నాగ మాధురి ప్రధాన శాస్త్రవేత్త మృతికా విభాగం వారు నేలకు నీటి సంరక్షణ కొరకు సభలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ పి భాస్కర్ రెడ్డి డాక్టర్ ప్రతిమ, డాక్టర్ లత, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ తిరుమలరెడ్డి, డాక్టర్ మదన్మోహన్, వెంకటేశ్వర్లు డాక్టర్ హారతి, బోధన బోధ నేతల సిబ్బంది, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అధికారులు భద్రత కలిపించాలి

**- యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**
శ్రీకాళహస్తి మండలం భైరవ ఎస్టి కాలనీలో ఉన్న 20 కుటుంబాలు గుడిసెలో నివసిస్తున్నారని వారి పరిస్థితి చాలా దారుణంగా ఉందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ మాట్లాడుతూ భైరవ ఎస్టీ కాలనీలో ఉన్న పిల్లలందరికీ బిస్కెట్లు, వాటర్ బాటల్స్, అరటిపండులు యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇచ్చామని తెలిపారు. భైరవ ఎస్టి కాలనీలో ఉన్న 20 కుటుంబాలకు కొత్తగా ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకునే ఇదంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు, లేదంటే వారు ప్రమాదంలో పడే అవకాశం ఉందని తెలిపారు.. యువ నేస్తం అసోసియేషన్ తరపున మేము చేయు విన్నపం ఏమనగా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి గుడిసెలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతానికి తరలించి, వీరు నివసించడానికి తగు ఏర్పాట్లు చేసి ఆదుకోవాల్సిందిగా మేము కోరుతున్నాము. అలాగే దాతలు కూడా స్పందించి వీరిని ఆదుకోవాల్సిందిగా యువనేస్తం అసోసియేషన్ తరుపున మేము కోరుతున్నామని తెలిపారు.

## తుఫాను ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షణమే సాయం అందించాలి

**- జనసేన, టిడిపి నేతల డిమాండ్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:**
తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని సత్యనారాయణపురం, ఉప్పంగి హరిజనవాడ పలు ప్రాంతాలలో "మిచౌంగ్ తుఫాను" కారణంగా ఇబ్బందులకు గురవుతున్న నగర ప్రజలను జనసేన, టిడిపి ముఖ్య నేతలు మంగళవారం సందర్శించారు.స్థానిక ప్రజలు వారికి ఏ విధమైన సహాయ చర్యలు అందడం లేదని టిడిపి, జనసేన నాయకులతో మొరపెట్టుకున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి నగర ప్రజలకు కావలసిన నిత్యవసరాలును అందించాలని, యుద్ధ ప్రాతిపదికన పడిన చెట్లను, రోడ్లపై నిలిచిన నీరును తొలగించేలా చర్యలు చేపట్టి స్థానిక ప్రజల అవసరాలను తీర్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తిరుపతి పార్లమెంటరీ అధ్యక్షులు నరసింహ యాదవ్ కార్పొరేటర్ ఆ ర్ సి మునికృష్ణ, టిడిపి నగర అధ్యక్ష కార్యదర్శులు వట్టికుంట చినబాబు నైనార్ మహేష్ యాదవ్, జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి , రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని రాజేష్ ఆచారి, హేమంత్, వంశీ, పురుషోత్తం పాల్గొన్నారు.

## బాలుర బీసీ వసతి గృహాము తనిఖీ



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** బాలుర బీసీ వసతి గృహమును జెడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. బీసీ హాస్టల్ ప్రహరీ గోడ కురిసిన వర్షాలకు కూలిపోయిందని తెలియజేశారు. అలాగే పక్కనే వున్న తహసీల్దార్ కార్యాలయ ప్రహరీ గోడ మునుపు వర్షాలకు కూలి పోయిందన్నారు. ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. అలాగే బాగా చదువుతున్నారా, లేదా అని విద్యార్థులను విచారించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం కురుస్తున్నటువంటి వర్షాలకు ఉరుస్తున్న గదులను పరిశీలించారు. బిల్డింగ్ పై ఉన్న చెత్త చెదారంను తొలగించాలని వార్డెన్ కు తెలియజేశారు. బీసీ హాస్టల్ పేరును మళ్లీ పెయింటింగ్ చేయాలని హాస్టల్ వార్డెన్ సురేష్ కుమార్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు అమరనాథ్, ఎంపీడీఓ రాజేంద్ర, డీటీలు వెంకటరమణ రెడ్డి, లోకేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ ఖాదర్‌లు పాల్గొన్నారు.

## జోరందుకున్న చికెన్ విక్రయాలు : రూ.120 కే కిలో చికెన్



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**
మండల కేంద్రమైన రొంపిచెర్లలో కిలో చికెన్ రూ.120 లకు విక్రయించారు. చికెన్ వ్యాపారులు పోటా పోటీగా చికెన్ ధరలను తగ్గించి విక్రయిస్తున్నారు. దీంతో ప్రజలు చికెన్ కోసం ఎగబడుతున్నారు. గత నెల చివరి వరకు కిలో చికెన్ రూ.220 పలికింది. అయితే ఇప్పుడు కిలో రూ.120 కు ఇస్తుండటంతో ఎక్కువ మంది ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. కోళ్ల ధర తగ్గడంతో చుట్టుపక్కల ప్రాంతాలలో ధరలు తగ్గించి అమ్ముతూ వున్న, రొంపిచెర్ల వ్యాపారులు మాత్రం ధరలు తగ్గించలేదు. అయితే చికన్ హబ్ వారు రూ.120 కే కేజీ చికెన్ అని బోర్డు తగిలించడంతో పోటీపైన వ్యాపారులందరూ రూ.120 కే కేజీ చికెన్ ఇస్తామని బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో ఒక్కసారిగా జనం చికెన్ కొనుగోలుకు ఎగబడుతున్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు వీల్ చైర్ విరాళం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు హైదరాబాద్ పద్మారావు నగర్ వాస్తవ్యులు ఆకుల రవికాంత్ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు భక్తులు అత్యవసర సమయంలో ఉపయోగపడే రెండు వీల్ చైర్ ను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానానికి వీల్ చైర్ ను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి లక్షలాదిమంది భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనం కోసం విచ్చేస్తుంటారు. ఆలయంలో భక్తులకు అత్యవసర సమయంలో లోపల నుంచి వెలుపలికి తీసుకువచ్చే వీలుగా వీల్ చైర్ ను హైదరాబాద్ వాస్తవ్యులు ఆకుల రవికాంత్ దేవస్థానానికి అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు రవికాంత్ కీ కుటుంబ సభ్యులకు తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ ను డీఎస్పీ శ్రీనివాసమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసు స్టేషన్ లలో వార్షిక తనిఖీ లు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణకు పోలీసులు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో దొంగతనాలు జరగకుండా రాత్రులు గస్తీ ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకొని మండలంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఏలాంటి సమస్య వచ్చి పోలీసు స్టేషన్ కు వచ్చినా స్నేహ పూరిత వాతావరణం కల్పించాలని కోరారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సర్కిల్ సీఐ కత్తి శ్రీనివాస్, ఎస్ఐ కృష్ణయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న పంటలను గుర్తించండి: ఎంపీపీ

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** వర్షానికి దెబ్బతిన్న వ్యవసాయ పంటలను రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సహాయకులు గుర్తించాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం రొంపిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ తో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం మంజూరు చేస్తామని అన్నారు. రైతులు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు రోజులలో నివేదికలను జిల్లా అధికారులకు పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రాజేంద్ర, మండల వ్యవసాయ అధికారి సుధారాణి, రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

**- నాణ్యమైన దిగుబడి -కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి**

**చంద్రగిరి మేజర్ న్యూస్ :** రైతులు పకృతి వ్యవసాయం చేయడం వలన అధిక దిగుబడులు పొందవచ్చునని తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడి పొందవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' లో భాగంగా నిర్వహించి "ప్రపంచ మృత్తికా దినోత్సవం" రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి వారు వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఈ రోజు "ప్రపంచ మృత్తికా దినోత్సవం" ను చంద్రగిరి మండలం, దోర్నకంబాల గ్రామంలో గ్రామ సర్పంచ్ గౌతమి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం డిశంబరు 5 తారీఖును "ప్రపంచ మృత్తికా దినోత్సవం" గా జరుపుకుంటారు. ఈ సంవత్సరం 'సారవంతమైన నేల , సురక్షితమైన జల వనరుల ద్వారానే అందరికీ ఆహారం , నీటి భద్రత కు భరోసా' వుండాలనే నేపథ్యంలో రైతులకు ఈ అంశంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా. శ్రీనివాసులు తెలిపారు.
ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు సరిపడా ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయాలంటే సారవంతమైన నేల, మంచి నీరు అవసరమన్నారు. కనుక ప్రతి ఒక్కరూ భూ సారాన్ని పరిరక్షించి వాన నీటిని సంరక్షించి పొదుపుగా వాడి అధిక నాణ్యమైన దిగుబడులు పొందాలని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సాయిల్ హెల్త్ కార్డ్ స్కీమ్ (భూసార పరీక్ష పత్రాలు) గురించి వివరించి ప్రతి రైతు వారి నేలలను పరీక్షించుకొని వాటి ఫలితాల ఆధారంగా పంటలకు ఎరువులను వాడాలని తద్వారా ఖర్చు తగ్గించవచ్చని తెలిపారు. 'ప్రధాన మంత్రి ప్రణామ్' కార్యక్రమం గురించి వివరిస్తూ ప్రతి రైతు వీలైనంతవరకు పశువుల ఎరువు, కోళ్ళ , కంపోస్టు ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులు, వానపాముల ఎరువు , జీవన ఎరువులు, పురుగులు తెగుళ్ళ నివారణకు బీజామృతం, పంచగవ్య, వివధ కషాయాలను మరియు జీవ నియంత్రణ పద్ధతులను పాటించి సేంద్రియ , ప్రకృతి వ్యవసాయాన్ని అవలంభించి నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పొందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం పంటలలో పిచికారీ చేయడానికి ప్రవేశ పెట్టిన 'డ్రోన్' సాంకేతిక పరిజ్ఞానాన్ని గురించి వివరిస్తూ డ్రోన్ సాయంతో ఒక ఎకరా పొలంలో 6-8 నిమిషాల సమయంలో పిచికారీ చేయవచ్చని ఆయన వివరించారు .తద్వారా కూలీల కొరతను అధిగమించ వచ్చని తెలిపారు. అలాగే రైతులు, గ్రామీణ యువత, మహిళా రైతు సంఘాలు తమ దగ్గరలో వున్న బ్యాంకులను సంప్రదించి 'కిసాన్ క్రెడిట్ కార్డ్' లను పొందాలని కోరారు, వీటి ద్వారా రైతులు ఒక లక్షా అరవై వేల రూపాయల వరకు ఎటువంటి పూచీకత్తు లేకుండా 7 శాతం వడ్డీతో రుణం పొందవచ్చని, సంవత్సరంలోపు తిరిగి



కట్టినట్లయితే వడ్డీ లో 3 శాతం రాయితీ పొందవచ్చని తెలుపుతూ ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి
విజయ భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి రైతుకు మూడు విడతల్లో రూ. 2000/- చొప్పున సంవత్సరానికి రూ. 6000/- అందజేస్తున్నారని, ఎవరికైనా అందకుంటే సంప్రదించవచ్చిని తెలిపారు. మండల పంచాయతీరాజ్ అధికారి శశిరేఖ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశ్యాన్ని వివరించి, కేంద్ర ప్రభుత్వం వివిధ వర్గాల వారికి వివిధ శాఖల ద్వారా అందజేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరించి గ్రామంలోని ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. శ్రీనివాసులు, సుధాకర్, మండల వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, మండల పంచాయితీ రాజ్ అధికారిణి శశిరేఖ, గ్రామ సర్పంచ్ గౌతమి, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ సాగర్ రెడ్డి, గ్రామ వాలంటీర్లు, వివిధ శాఖల అధికారులు మరియు రైతులు, రైతు మహిళలు పాల్గొన్నారు.

## ఐరాల పోలీస్ స్టేషన్ లో రికార్డులు తనిఖీ

**- స్పదన ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా పరిష్కరించండి**
**- డిఎస్పీ శ్రీనివాస్ మూర్తి సూచిన**



**ఐరాల,(మేజర్ న్యూస్) :**
చిత్తూరు డిఎస్పీ శ్రీనివాస్ మూర్తి వార్షిక తనిఖీలలో భాగంగా ఐరాల మండలం కేంద్రంలో ఉన్న ఐరాల పోలీస్ స్టేషన్ ను మగళవారం ఉదయం సందర్శించారు. ఈమేరకు పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు విధానాలు,ప్రధానమైన కేసులు దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిహిస్తున్న కేసు డైరీ,విలేజ్ రోస్టర్,తోపాటు వివిధ రకాల క్రైమ్ రికార్డులు ను క్షున్నంగా చిత్తూరు డిఎస్పీ శ్రీనివాస్ మూర్తి పరిశీలించారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రతీస్తాత్మకంగా ప్రవేశపెట్టిన స్పదన కార్యక్రమంలో ప్రజలు చేసిన ఫిర్యాదులు పెండింగ్ లో పెట్టకుండా 15 రోజుల్లో పరిష్కారం చేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ కు సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజల పట్ల పోలీసు సిబ్బంది మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నేర నియంత్రణ పై ప్రత్యేక దృష్టి పెట్టి విజిబుల్ పోలీసింగ్ కు ప్రధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్లో చేసే ఫిర్యాదులు కు రశీదులుఇవ్వడం తోపాటు 15 రోజులు లోపు ఎటువంటి చర్యలు తీసున్నారన్నది నివేదికను అందజేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ ప్రదేశాలను సందర్శించి నియంత్రణ చర్యలు చేపట్టాలని పులు రకాల సూచనలు సలహాలు ఇచ్చారు.. అలాగే పోలీస్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ప్రస్తుతం కురుతున్న తుఫాను కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీసు శాఖ సిబ్బంది తనవంతు మెరుగైన సేవలు అందించాల న్నారు. ఈకార్యక్రమంలో కల్లూరు సి ఐ కత్తి శ్రీనివాస్ ఐరాల సబ్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ పురం లో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని డ్రైనేజ్ సమస్య పరిష్కారం

**వరద బాధితులకు అండగా సర్పంచ్ మన్నూరు శివ**





**తిరుపతి, మేజర్ న్యూస్ :**
శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ కి ఆనుకుని ఉన్న తిరుపతి రూరల్ మండలం గాంధీ పురం పంచాయతీ లో రెండు దశాబ్దాలకు పైగా పరిష్కారానికి నోచుకోని డ్రైనేజ్ వాటర్ సమస్యను పంచాయతీ సర్పంచ్ మన్నూరు శివ నేతృత్వంలో వార్డు మెంబర్లు, పంచాయతీ సెక్రటరీ కరుణాక్షి మంగళవారం శాశ్వత పరిష్కారం చేశారు. గత ఐదు రోజులుగా కురిసిన తుఫాను వరదలకు గాంధీపురం పంచాయతీలోని పలు లోతట్టు ప్రాంతాలన్నీ నీటిమయమయ్యాయి. పదుల నివాస గృహాల్లోకి వరద నీరు చేరడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ మన్నూరు శివ, పంచాయతీ సెక్రటరీ కరుణాక్షి పంచాయతీ పాలకమండలి సభ్యులు గత నాలుగు రోజులుగా వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి పంచాయతీ ప్రజల చేత మన్ననలను పొందారు. పంచాయతీలోని పలు వార్డుల్లోని నివాస గృహాల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో వెంటనే సర్పంచు తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి బాధితులకు అండగా నిలిచారు. బాధితులను పునరావేశ్వర కేంద్రాలకు తరలించి వారికి కావలసిన సదుపాయాలను కల్పించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఆ సమయంలో పంచాయతీ సర్పంచ్ మన్నూరు శివ, ఎంపిటిసి జయకర్, వార్డు సభ్యులు మాధవి మోహన్, గురువారెడ్డి, విశ్వనాథం, గోపి మణి, సూరి లు ఏళ్ల తరబడి ఉన్న డ్రైనేజ్ వాటర్ సమస్య ను మోహిత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మోహిత్ రెడ్డిని వెంటనే డ్రైనేజ్ వాటర్ సమస్య శాశ్వత పరిష్కారానికి కావలసిన నిధులను వెంటనే విడుదల చేసి పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. దీంతో సర్పంచు మన్నూరు శివ, పంచాయతీ సెక్రటరీ కరుణాక్షి, పంచాయతీ పాలక మండల్ సభ్యులు గత నాలుగు రోజులగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఒకపక్క వరద బాధితులకు కావాల్సిన సహాయ సహకారాలు అందజేస్తూనే మరోపక్క డ్రైనేజ్ వాటర్ సమస్య శాశ్వత పరిష్కారం చూపారు. దీంతో గాంధీ పురం పంచాయతీలోని ప్రజలంతా పంచాయతీ సర్పంచ్, సెక్రటరీ తో పాటు పాలకవర్గాన్ని అభినందనలతో ముంచెత్తారు.

## వర్షాలకు జలమయమైన పంట పొలాలు

**లబోదిబోమంటున్న ఎన్ ఆర్ కమ్మపల్లి రైతులు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్**

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు జలమైయమయ్యాయి. ఎన్ఆర్ కమ్మపల్లి కాళేపల్లి ప్రధాన రహదారిపై నిర్మించిన వంతెనకు రైతు జానకిరామ్ రెడ్డి అడ్డంగా మట్టి తోలడంతో వర్షపు నీరు బయటకు వెళ్లడానికి మార్గం లేక పంట పొలాలలో నిల్వ ఉండి. దీనితో రైతులు వేసిన చెరుకు, కొబ్బరి చెట్లు, వరి నారు మడులు పూర్తిగా నీటి మునిగాయి. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంతెనకు అడ్డంగా వున్న మట్టిని తొలగించకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి వంతెనకు అడ్డంగా వున్న మట్టిని తొలగించాలని ఎన్ఆర్ కమ్మపల్లి గ్రామంలో ఉన్న రైతులు కోరుతున్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీడీవో



నష్టం వాటిలిన వివరాలను తెలుసుకుంటున్న ఎంపీడీవో

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**

మండలంలో తుఫాను తాకిడికి నష్టం వాటిల్లిన ప్రాంతాలను మంగళవారం ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ పరిశీలించారు. మండలంలోని మాంబేడు, నక్కలాంపల్లి, పచ్చికాపలం ప్రాంతాల్లో పరిశీలించి వర్షాలు తాకిడికి కురుస్తున్న ఇండ్లను, రోడ్లను పరిశీలించి సహాయ చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తుఫాన్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి పురుషోత్తం, సచివాలయం డిడిఓ సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## ఈనెల 9న తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి వార్షికోత్సవం

**పలమనేరు మేజర్ న్యూస్**



ఈ నెల 9వ తేదీ శనివారం తెలుగు సాహిత్యసాంస్కృతిక సమితి 11వ వార్షి కోత్సవాన్ని పలమనేరులోని సొంత కళామందిరం లో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి.తులసి నాథం నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వివిద రంగాలలో సేవలందిస్తున్న 15 మందిని సత్కరించడంతో బాటు వివిద పోటీలలో గెలుపొందిన 50 మంది విద్యార్థులకు బహు మతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందిస్తామని తెలుపారు. ఉదయం 9 గంటల నుంచి 10గటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని భాషాభిమానులు,కవులు రచయిత్రిలు పెద్ద ఎత్తున పాల్గుని జయప్రదం చేయాలని ఓ ప్రకటనలో తెలిపారు

# జైకానిధులు ఏమయింది

**కృష్ణాపురం జలాశయాన్ని పట్టించుకోని ఉపముఖ్యమంత్రి: జనసేన ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి యుగంధర్**

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):**

కార్వేటి నగరం మండలం, అమ్మపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కృష్ణాపురం జలాశయాన్ని మిచౌంగ్ తుఫాను నేపథ్యంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి యుగంధర్ పొన్న సందర్శించారు. ఈ సందర్భంగా యుగంధర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతి ప్రాచీన, విశిష్టత కలిగిన కృష్ణాపురం జలాశయాన్ని ఆధునికీకరణ చేయటానికి గత ప్రభుత్వంలో విడుదలైన 33 కోట్ల జైక నిధులు ఏమయ్యాయని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి తన సొంత మండలంలో ఉన్న ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి జైకా నిధులను తప్పుదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణాపురం జలాశయాన్ని ఆధునికీకరణ చేసి ఉంటే ఎంతో అభివృద్ధి చెందేదని తెలియజేశారు. 6250 ఎకరాలు ఆయికట్టు కలిగి, 16 సిస్టం ట్యాంకులతో, జలాశయం పూర్తిగా నిండితే.35 టీఎంసీ నీళ్లు నిల్వతో, కుడి ఎడమ కాలువలు పూర్తిగా మరమ్మత్తులతో ఆధునికీకరణ జరిగి ఉంటే, ఆయకట్టుదారులు, రైతులు, లబ్ధి పొందే వారిని, కృష్ణాపురం జలాశయం పేరు మారు మోగేదని తెలిపారు. కానీ ఇది జరగకపోగా అవినీతికి పాల్పడి విశిష్టత కలిగిన జలాశయాన్ని విస్మరించటం నారాయణస్వామి ఓటమికి కారణమన్నారు. జనసేన తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసే సరికొత్త ప్రజా ప్రభుత్వంలో కృష్ణాపురం జలాశయాన్ని నియోజకవర్గంలోనే తలమానికంగా సర్వహంగులతో మరమ్మత్తులు చేసి ఆధునికీకరణ చేసి, రైతుల సర్వతో ముఖాభివృద్ధికి, నియోజకవర్గ సర్వరంగ సమగ్ర



అభివృద్ధికి తోడ్పాటు నందించి, పవన్ కళ్యాణ్, చంద్రబాబుల నియోజకవర్గం తర్వాత అభివృద్ధి చెందే మూడవ నియోజకవర్గంగా చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి చామంతి సురేష్, నియోజకవర్గ యువజన కార్యదర్శి సురేష్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నరేష్, జిల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు భానుచంద్రా రెడ్డి, కార్వేటి నగరం టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు, కార్వేటినగరం ఉపాధ్యక్షురాలు సెల్వి, నియోజకవర్గ ఇన్చార్జి సతీమణి స్రవంతి రెడ్డి, కుమార్తె కిరణ్మయి పొన్న, జనసేన నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల ప్రజలను తక్షణమే ఆదుకోవాలి

**: ముని సుబ్రహ్మణ్యం డిమాండ్**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

గత మూడు రోజులు గా కురుస్తున్న వర్షానికి నగర పరిధిలోని లోతట్టు ప్రాంతాలలో వరద నీటితో ముంపుకు గురైన పూలవానిగుంట, గొల్లవాని గుంట ప్రజలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ముని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. మంగళవారం వరదనీరుతో ముంపుకు గురై దెబ్బతిన్న ప్రాంతాలలో బిజెపి నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పూలవానిగుంట, గొల్లవానిగుంట, చెన్నారెడ్డి కాలనీలో బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఎస్.ముని సుబ్రమణ్యం మాట్లాడుతూ వర్షం రావడం వల్ల ముఖ్యంగా తుఫానులు సంభవించినప్పుడు వస్తున్న వరద నీటితో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చెన్నారెడ్డి కాలనీలో ఒక ఇల్లు సైతం కూలిపోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లోకి వరద నీరు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కాలువలు నిర్మించాలని, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను



వర్షంతో ఇల్లు కూలిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ వరద నీటితో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాత్రిపూట కంటిమీద కునుకు లేకుండా ప్రాణభయంతో బ్రతకాల్సి వస్తోందని అన్నారు. రాయలసీమ కమిటీ సభ్యుడు డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో తక్షణం కాలువలు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. తిరుపతి కన్వీనర్ కొత్తపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ వరద నీటితో బాధపడుతున్న ప్రజలకు వెంటనే ఆహారం, త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):**

కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో కార్తీక్ నెల మూడవ మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు, ఆలయం వద్ద రాహుకాలం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుఫాన్ ఫీడిత ప్రజలను ప్రభుత్వ ఆదుకోవాలి

**పలమనేరు మేజర్ న్యూస్**

చిత్తూరు జిల్లాలో మీచాంగ్ తుఫాన్ ప్రభావితం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ అభిప్రాయ వ్యక్తం చేసింది. అందులో భాగంగా మంగళవారం పలమనేర్ పట్టణంలో గల జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు రవికుమార్ అధ్యక్షతన తుఫాను విషయంపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం, మనీ మాట్లాడుతూ మీచాంగు తుఫాను వలన గ్రామీణ, పట్టణ మారుమూల ప్రాంతాలు, నీటి ప్రవాహ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కరెంటు, నీళ్లు ,పాలు కనీస అవసరాల సరుకులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వంకలు, వాగులు చివర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అధికారులు గుర్తించి అటువంటి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రక్షణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. పార్థసారథి మాట్లాడుతూ మూడు రోజులపాటు భారీగా తుఫాన్ ప్రభావం ఉన్నందున దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలను కాపాడాలని, తుఫాన్ ప్రభావం వలన ప్రాణ నష్టం జరిగిన వారికి 10 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు ఎవరు అత్యవసర పరిస్థితి తప్ప బయటకు రావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణి, రమణ, హరి, శ్యామలమ్మ, గంగప్ప పాల్గొన్నారు.



జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు, నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773

ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

## గాంధీ పురంలో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని

# డ్రైనేజ్ సమస్య పరిష్కారం...

### – వరద బాధితులకు అండగా సర్పంచ్ మన్నూరు లక్ష్మి శివ





**తిరుపతి, మేజర్ న్యూస్ :** శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ కి ఆనుకుని ఉన్న తిరుపతి రూరల్ మండలం గాంధీ పురం పంచాయతీ లో రెండు దశాబ్దాలకు పైగా పరిష్కారానికి నోచుకోని డ్రైనేజ్ వాటర్ సమస్యను పంచాయతీ సర్పంచ్ మన్నూరు లక్ష్మి శివ నేతృత్వంలో వార్డు మెంబర్లు, పంచాయతీ సెక్రెటరీ కరుణాక్షి మంగళవారం శాశ్వత పరిష్కారం చేశారు. గత ఐదు రోజులుగా కురిసిన తుఫాను వరదలకు గాంధీపురం పంచాయతీలోని పలు లోతట్టు ప్రాంతాలన్నీ నీటిమయ మయ్యాయి. పదుల నివాస గృహాల్లోకి వరద నీరు చేరడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ మన్నూరు లక్ష్మి శివ, పంచాయతీ సెక్రటరీ కరుణాక్షి పంచాయతీ పాలకమండలి సభ్యులు గత నాలుగు రోజులుగా వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి పంచాయతీ ప్రజల చేత మన్ననలను పొందారు. పంచాయతీలోని పలు వార్డుల్లోని నివాస గృహాల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో వెంటనే సర్పంచు తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి బాధితులకు అండగా నిలిచారు. ఆ సమయంలో పంచాయతీ సర్పంచ్ మన్నూరు లక్ష్మిశివ, ఎంపిటిసి జయకర్, వార్డు సభ్యులు మాధవి మోహన్, గురువారెడ్డి, విశ్వనాథం, గోపి మణి, సూరి లు ఏళ్ల తరబడి ఉన్న డ్రైనేజ్ వాటర్ సమస్య ను మోహిత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మోహిత్ రెడ్డిని వెంటనే డ్రైనేజ్ వాటర్ సమస్య శాశ్వత పరిష్కారానికి కావలసిన నిధులను వెంటనే విడుదల చేసి పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. మరోపక్క డ్రైనేజ్ వాటర్ సమస్య శాశ్వత పరిష్కారం చూపారు. దీంతో గాంధీ పురం పంచాయతీలోని ప్రజలంతా పంచాయతీ సర్పంచ్, సెక్రటరీ తో పాటు పాలకవర్గాన్ని అభినందనలతో ముంచెత్తారు.

# రేపు రాజకీయ భవిష్యత్తుపై కార్యచరణ

### – వైయస్సార్ పార్టీ నేత మిద్దెల హరి



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ ఆప్కో డైరక్టర్ మాజీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వైయస్సార్ పార్టీ చేనేత విభాగం రాయలసీమ కోఆర్డినేటర్ మిద్దెల హరి 07-12-2023 గురువారం ఉదయం 11 గంటలకు శ్రీకాళహస్తి పట్టణం నగరి వీధి సిద్ధార్థ లాడ్జిలొ మిద్దెల హరి కార్యాలయంలో తన రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం ప్రకటన సమావేశం నిర్వహిస్తున్నారు. కనుక మిద్దెల హరి అభిమానులు సమావేశానికి హాజరుకావాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# తుఫాన్ దెబ్బతో నీటి మునిగిన పలు పంటలు

### – 15 గ్రామాలపైగా రాకపోకలు అంతరాయం

ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్: గత మూడు రోజులు కురుస్తున్న వర్షానికి వరి మిరప చెరుకు పూల తోటలు నీట మునిగి పంటల దెబ్బతిన్నాయని రైతుల ఆరోపించారు అలాగే పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన హరిబాబు రాజేంద్రయ్య సుమారు ఎకరాల వరి పంట కోతకు వచ్చిన పంట నీళ్ల మొనగాడంతో నష్టపోయామని హరిబాబు రాజేంద్రయ్య రైతు ఆరోపించారు. అలాగే పోతనపల్లి గ్రామంలో కౌల రైతు సెల్వరాజ్ సుమారు ఎకరా చామంతి తోట నాటారు ఈ తుఫాన్ దెబ్బకి వర్షంలో చామంతి తోట బంతి తోట నీట మునిగి నష్టపోయామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా నష్టపోయిన పంటకు ఆర్థిక సహాయం అందించాలని రైతుల కోరారు. అలాగే పాతపాలెం జీఎంఆర్ పురం పాపిరెడ్డి పల్లె వాగుల్లో నీరు పొంగిపొర్లడంతో సుమారు 15 గ్రాములు పైగా రాకపోకలు ఆంధ్రయం ఏర్పడింది. అలాగే ఎస్ఆర్ పురం తాసిల్దార్ బేన్ను రాజు ఎంపీడీవో కృష్ణయ్య ఇరిగేషన్ ఏ ఈ భాస్కర్ రాజు మరియు పోలీస్ సిబ్బంది తుఫాన్ వర్షానికి కి ఇబ్బంది పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. అలాగే వాగులు వద్ద వీఆర్ఏలు, పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు.





# సేవాతత్పరుడు భీమాస్ రఘు : టీటీడీ చైర్మన్ భూమన



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** హెూటల్ రంగంలో భీమాస్ నీ ఒక బ్రాండ్ గా నిలిపి మంచి మనసుతో సేవాధృక్పథంతో పలువురికి సాయం అందించే సేవా తత్పరుడు భీమాస్ రఘు అని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కొనియాడారు. భీమాస్ హెూటల్స్ అధినేత, శ్రీత్యాగరాజస్వామి ఉత్సవ కమిటీ ప్రతినిధి బీమాన్ రఘు ప్రథమ వర్ధంతి సభ మంగళవారం త్యాగరాజు ముందవంలో నిర్వహించాడు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని భీమాన్ రఘు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ భీమాస్ రఘు సేవా వ్యక్తిత్వాన్ని కొనియాడారు. 1988లో తన చిన్నతనంలో 8వ తరగతి చదివే రోజుల్లో గాంధీ రోడ్డులో భీమాస్ హెూటల్లో రూ.1.10లకు రుచికరమైన భోజనం చేశానని గుర్తు చేసుకున్నారు. మంచి వ్యక్తిత్వంతో తిరుపతి నగరంలో రాణించి జనంలో గుర్తింపు పొందిన ఆయన వర్ధంతి నాడు ఆయన కుమారులు తన తండ్రి పేరుతో విశిష్ట సేవా పురస్కారాలతో సత్కరించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా భీమాస్ రఘు బయోగ్రఫీ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనతరం గౌరవ అతిథి స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్బి కుమార్ మాట్లాడుతూ భీమాస్ రఘు సేవా నిరితిని కొనియాడారు. అనంతరం వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న ఏడు మందికి భీమాస్ రఘు విశిష్ట సేవా పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఇందులో ఉత్తమ గాయకుడు శబరి గిరీష్ శర్మ, ఉత్తమ నృత్య కళాకారిణి వి.శశికళ. ఉత్తమ వేదిక్ పండిట్ చంద్రమౌళి, ఉత్తమ వేదిక్ విద్యార్థి సన్నదానం వాచస్పతి శర్మ, ఉత్తమ గోసంరక్షకుడు ప్రతాప్ స్వామిజీ, ఉత్తమ సోషియల్ సర్వీస్ కె.శ్రీధర్ ఆచారి, ఉత్తమ కళాకారుడు కేఎన్. రాకా ఉన్నారు. ఈ కార్యక్రమంలో భీమాస్ అశోక్, భీమాస్ బాలాజీ, కేఆర్.వెంకటాచలం, తిరుపతి బ్రాహ్మణ సమాజం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అజయకుమార్, తిరుపతి పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ప్రతినిధి కంచి రఘురామ్, సీఆర్కే.శేషగిరిరావు, ప్రభాకర్, కత్తుల సుధాకర్, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

- ప్రత్యేక అధికారి శ్యామలా రావు
- బాధితులకు పునరావాస కేంద్రాల వసతి ఏర్పాటు
- పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి
- జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి



**తిరుపతి, మేజర్ న్యూస్ :**
తుఫాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మిచౌంగ్ తుఫాను నేపథ్యంలో ప్రభుత్వం తిరుపతి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలా రావు అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ పద్మావతి అతిథి గృహంలో తిరుపతి జిల్లా తుఫాను ప్రత్యేక అధికారిని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి కలిసి జిల్లాలో తుఫాను నేపథ్యంలో తీసుకున్న పలు చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ముఖ్యమంత్రి గారు సూచించిన మేరకు ప్రజలకు ఆపన్న హస్తం అందించాలని తెలిపారు. తాను పర్యటించిన గూడూరు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, తిరుపతి రెవెన్యూ డివిజన్ల లో విద్యుత్, రహదారులు తదితరాల పునరుద్ధరణ తదితర అంశాలపై సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకున్న చర్యలు ప్రత్యేక అధికారికి వివరించారు. వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ వారి తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మిచౌంగ్ తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామని ముందుగా ముఖ్యమైన అన్ని శాఖల వారికి సమన్వయ సమావేశం నిర్వహించి తుఫాన్ సన్నద్ధతపై దిశా నిర్దేశం చేశామని తెలిపారు. జిల్లాలో తుఫాను ప్రభావిత డివిజన్లలోని 15 మండలాల పరిధిలో 17 గ్రామాల్లో 17 సహాయ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలను అందులో తరలించి 1293 మంది తూఫాన్ బాధితులకు ఆహారం, మంచినీరు, పాలు ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు సహాయ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, మంచి వసతి తోపాటు బాధితులకు కనీస సౌకర్యాలు కల్పించినట్లు ప్రత్యేక అధికారికి వివరించారు. అలాగే %చీణ=ఖీ% సిబ్బంది 20 మంది నిరంతరం తూఫాన్ సహాయక చర్యలు లో పాల్గొంటున్నారని, రెవెన్యూ పోలీస్, శానిటేషన్, ఆర్ డబ్ల్యు ఎస్, ఇతర ఇంజనీరింగ్, గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది జిల్లా యంత్రాంగం తూఫాన్ సహాయక చర్యలలో గత ఐదు రోజులుగా నిమగ్నమై ఉన్నారని తెలిపారు. అలాగే తూఫాన్ ప్రభావిత మండలాల్లో రెవెన్యూ డివిజన్, మండల కార్యాలయాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో అధికారులు ఉంటూ అప్రమత్తంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. 17 గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే విద్యుత్, రోడ్డు రేపేరి పునరుద్ధరణ పనులు ఎప్పటికప్పుడు చేపడుతున్నారని, ప్రజలకు ముందుగానే అన్ని మార్గాల ద్వారా గ్రామ, వార్డు సచివాలయం ద్వారా, వాలంటీర్లు ద్వారా, రెవెన్యూ అధికారులు, మీడియా ద్వారా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని, ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తూఫాన్ బాధితులకు అండగా ఉంటుందని వారిలో భరోసా కల్పించామని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించి తూఫాన్ ప్రభావంతో పడిన భారీ వర్షాలు, గాలుల వలన వాటిల్లిన నష్టాల అంచనాలు సంబంధిత అధికారుల నుండి అందిన వెంటనే నివేదికలు సిద్ధం చేస్తామని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.







## ఆపదలో పడ్డ ఏఈ, జెఏఈ..

### – కాపాడిన పోలీసులు..

వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ : వరదయ్యపాలెం మండలం అరుదురు ఏరు దాటు కొని ట్రాన్స్ఫర్మర్ లో లోపాన్ని సరి చేయడానికి వెళ్లిన ఏఈ శివ ప్రసాద్,జెఏఈ వరద నీటి ప్రవాహ వేగానికి జారీ పడి, కొట్టుకుంటూ వెళ్లి చెట్టును పట్టుకుని, హెల్ప్ చేయమని కేకలు పెట్టారు.అదే సమయంలో అటువైపు గా వెళుతున్న రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,వారి అరుపులు విని అక్కడకు వెళ్లి,వరదయ్యపాలెం ఎస్ ఐ నాగార్జున రెడ్డికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న యస్ ఐ,తన పోలీస్ సిబ్బంది తో వెళ్లి, త్రాడు సహాయంతో ఏఈ శివ ప్రసాద్,జూనియర్ ఏ ఈ ని కాపాడారు.ఇందుకు ఏ ఈ,యస్ ఐ లు సమాచారం అందించిన బొప్పన తిలక్ బాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ షణ్ముఘం,పోలీస్ కానిస్టేబుల్ లు గణేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే



వరద బాధిత ప్రాంతాలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : శ్రీకాళహస్తి పట్టణం 33వ వార్డు ప్రాజెక్టు వీధి, ఎస్టి కాలనీ లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను మంగళవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తుఫాన్ వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వారికి సహాయ పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి మూడు పూటల వారికి కావాల్సిన వసతులుల్ను మరియు భోజనం ఏర్పాట్లు చేశారు. అకాల వర్షం వల్ల నష్టపోయిన ఇళ్లకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం కూడా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే తనకు ఫోన్ ద్వారా తెలియజేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, రత్నం రెడ్డి, భరత్, శంకర్, జై కృష్ణ, మున్సిపల్ శాఖ అధికారులు, ఇరిగేషన్ అధికారులు , పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : తుఫాను కారణంగా ఇళ్లలోకి మీరు చేరి ఇబ్బంది పడుతున్న కార్పొరేషన్ పరిధిలోని 21, 22వ వార్డుల్లో సానిటరీ వర్కర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం రిచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో ఉదయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆ వార్డుల ఇన్చార్జు అనిల్, డిష చంద్ర ముఖ్య అతిథులుగా హాజరై 30 మంది పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో పేదలకు చేయూతనందించిన ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసున్నీషా బేగం, సహకరించిన రిచ్ గ్లోబల్ ఫౌండేషన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్లను అభినందించారు.




## విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు వేగవంతం

– పునరుద్ధరణ పనులకు ప్రత్యేక బృందాల ఏర్పాటు

– సంస్థకు రూ.13 కోట్ల నష్టం – ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** తుఫాను కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లోని ఆయా ప్రాంతాల్లో సరఫరా పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నామని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తెలిపారు. ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి సంతోష రావు నెల్లూరు జిల్లాలోనే వుంటూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో సరఫరా పునరుద్ధరణ పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో సరఫరా పునరుద్ధరణ పనులను మంగళవారం పరిశీలిస్తూ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ పనుల కోసం కర్నూలు, అనంతపురం, కడప సర్కిళ్ళ నుంచి 360 మంది విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు నెల్లూరు సర్కిల్కు చేరుకున్నాయని వివరించారు. భారీ వర్షాల కారణంగా సంస్థ పరిధిలోని నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లోని 6 పట్టణాలకు, 1119 గ్రామాలకు సరఫరాలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు. సంస్థ పరిధిలో 33కెవి సబ్ స్టేషన్లు 305, 33కెవి ఫీడర్లు 184, 11కెవి ఫీడర్లు 1220 మరమ్మతుకు గురయ్యాయని, 33కెవి విద్యుత్ స్తంభాలు 835, 11కెవి విద్యుత్ స్తంభాలు 3272, ఎల్ టి విద్యుత్ స్తంభాలు 2290, 69కి.మీ. మేర





33కెవి లైను, 206 కి.మీ. మేర 11కెవి లైను, 123కి.మీ. మేర ఎల్ టి లైను, 1 పవర్ ట్రాన్స్ఫార్మరు, 1268 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతినడం ద్వారా 11.52 లక్షల విద్యుత్ సర్వీసులు, 1.56 లక్షల వ్యవసాయ విద్యుత్ సర్వీసులను సరఫరాలో అంతరాయం ఏర్పడిందని తెలియజేశారు. తద్వారా సంస్థకు సుమారు రూ.13 కోట్ల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. సరఫరాలో అంతరాయం ఏర్పడిన సర్వీసుల్లో మంగళవారం సాయంత్రానికి 1.81 లక్షల విద్యుత్ సర్వీసులు, 5425 వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సరఫరాను పునరుద్ధరించామన్నారు. మిగిలిన సర్వీసులకు బుధవారం సాయంత్రానికి సరఫరా పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తామని వివరించారు. వర్షం కురుస్తున్న సందర్భాల్లో ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకవద్దని, లైన్ల కింద నిల్చోవద్దని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, లైన్లు తెగిపడడం లాంటి సంఘటనలను గుర్తించినట్లయితే తక్షణమే సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి లేదా టోల్ ఫ్రీ నంబర్లు:1912 లేదా 180042 5155333 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా సంస్థ వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.

## బోనుపల్లి గిరిజనులుకు ఆహార పొట్లాలు పంపిణీ

### – సంఘ సంస్కరణ సంస్కరణకర్త భరత్ రెడ్డి

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** జాతీయ వినియోగదారులు హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి మంగళవారం 60 కుటుంబాలు గిరిజనుల ఆకలి తీర్చి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావంతో మూడు రోజుల పాటు తూర్పు మండలాలు అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. తొట్టంబేడు మండలం బోనుపల్లె పంచాయతీ కొండ కింద గిరిజనకాలనీ వాసులు కూడా ఈ తుఫాను దెబ్బకు విలవిల్లాడారు. మూడు రోజుల పాటు ఈ కాలనీ వాసులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వీరు బోనపల్లి గ్రామానికి రావాలన్నా కూడా ఏరు దాటాల్సిందే ఈ కాలనీ దిగ్బంధంలో ఈ కాలనీకి వెళ్లాలంటే కెవిబి పురం మండలం అంజూరు గ్రామం నుంచి తెలుగు గంగా కట్టపై నుంచి కాటూరు వైపు వెళ్లి ఆ కాలనీకి పోవాల్సిందే.ఈ విషయం తెలుసుకున్న జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి తన మిత్రబృందంతో కలసి బోనుపల్లె గిరిజనకాలనీకి వెళ్లాడు. ఆకలితో అలమటిస్తున్న 60 కుటుంబాల గిరిజనులకు కోడిగుడ్డుతో తయారు చేసిన ప్రత్యేక భోజనం వారికి అందించారు. అదేవిధంగా వారికి మిఠాయిలు పంచి పెట్టారు. తమ



ఆకలి తీర్చిన కలవగుంట భరత్ రెడ్డికి బోనుపల్లె గిరిజన కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియచేశారు. రెండు కిలోమీటర్ల నడిచి వెళ్లి ఆహార ప్యాకెట్లు మోసుకుంటూ ఆ గ్రామానికి ఆహార పొట్లలో అందించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈయన ఆ కాలనీవాసుల ఆకలి తీరుస్తాడు. ఈ ఏడాది కూడా ఆ గ్రామస్తుల పిలుపుమేరకు వెళ్లి వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించే విధంగా చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నితీష్, నాగయ్య, రమేష్, వీరాస్వామి, కాటయ్య, లోకయ్య, వేణు, క్రాంతి, సుబ్బారావు, శ్రీనివాసులు, నరేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్పోర్ట్స్ అధికారిగా సయ్యద్ నియామకం హర్షనీయం

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా ముఖ్య క్రీడా శిక్షకుడిగా, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ పరిపాలనాధికారిగా అనేక ఏళ్లు ఉత్తమ సేవలు అందించిన షేక్ సయ్యద్ సాహెబ్ నియామకం అభినందనీయమని ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై.ప్రవీణ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో షేక్ సయ్యద్ సాహెబ్ నీ ఘనంగా సత్కరించి అభినందించారు. అభినందించిన వారిలో ఒలపింక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీధర్, కోశాధికారి జీఎస్.సాయికుమార్, జిల్లా శాప్ శిక్షకులు ఆదినారాయణ, హిందూజ, సాయి సుమతి, నీలిమ, విజయమోహన్ రెడ్డి, సూర్యకళ ఉన్నారు.

